అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ


కనకాంబరాలు, తులసి, మల్లె, చామంతులతో కొత్తమ్మతల్లి


పొద్దు తిరుగుడు, సంపంగి, చామంతి పూల అలంకరణతో మజ్జివలస రాస పోలమాంబ

తగరపువలస : భీమిలి మండలం మజ్జివలస రాస పోలమాంబ అమ్మవారిని మంగళవారం పొద్దుతిరుగుడు, సంపంగి, చామంతి, మందార పువ్వులతో అలంకరించారు. ఈ అలంకరణకు బట్టు గణపతి, పార్వతి దంపతులు సహాయ సహకారాలు అందించగా తుపాకుల అప్పలరాసయ్య, రాసమ్మ దంపతులు ప్రసాదాలు అందించారు. జీవీఎంసీ భీమిలి జోన్ ఒకటో వార్డు సంతపేట కొత్తమ్మతల్లిని రాయల్ రెడ్డీస్ యూత్ తరపున కనకాంబరాలు, మల్లెలు, చామంతులు, తులసిమాలలు, గజమాలతో అలంకరించారు. ఈ అలంకరణకు నందికి కామేష్, చిట్టి కుమారి సహకారం అందించారు. ఈ అలంకరణకు భీమిలి మండలం చిప్పాడకు చెందిన సాడి కుమార్, తాళ్లవలసకు చెందిన బోని ఈశ్వరరావు, సంతపేటకు చెందిన దుంప శంకరరావు పూర్తి చేశారు.

టీడీపీలో 'కాకర'కు చేదు అనుభవం

తగరపువలస : ఆనందపురం మండలం వెల్లంకి పంచాయతీకి చెందిన సీనియర్ నాయకుడు కాకర వెంకటరమణకు టీడీపీలో చేదు అనుభవం ఎదురైంది. ఇటీవల వైఎస్సార్‌సీపీ నుంచి కాకర టీడీపీ భీమిలి ఇన్‌చార్జి రాజబాబు, ఎమ్మెల్యే అభ్యర్థి గంటా అనుమతి లేకుండా ఆ పార్టీలో చేరడం తమకు ఇష్టం లేదని స్థానిక నాయకులు అంటున్నారు. వైఎస్సార్‌సీపీలో గోడమీద పిల్లిలా వ్యవహరించిన ఆయనకు టీడీపీలో సభ్యత్వం కూడా లేదన్నారు. ఇలాంటి అవకాశవాద రాజకీయాలు చేసేవారు తమకు అవసరం లేదని, అతనిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అధిష్టానానికి ఫిర్యాదు చేస్తుండటంతో కాకర పరిస్థితి రెంటికీ చెడ్డ రేవడిలా తయారైంది.

'గంటా'కు ఓటేస్తే భీమిలినీ మింగేస్తాడు

- గతంలో విలువైన భూముల ఆక్రమణ
- చెరువుల్లోని మట్టినీ వదలని గంటా అనుచరులు
- రాజకీయ వలస పక్షికి ఓటుతో బుద్ధి చెప్పండి
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


మజ్జిపేటలో మహిళలకు కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


మజ్జివలసలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


శింగనబంద పంచాయతీలో మాట్లాడుతున్న ఎంపీపీ దంతులూరి వాసురాజు

తగరపువలస : ఎన్నికల వేళ ప్రత్యక్షమయ్యే రాజకీయ వలసపక్షి గంటా శ్రీనివాసరావుకు ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి భవిష్యత్‌లో భీమిలి వైపు కన్నెత్తి చూడకుండా చేయాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. భీమిలి మండలం మజ్జివలస, శింగనబంద, మజ్జిపేట పంచాయతీల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో భీమిలి ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన గంటా ఇక్కడి చెరువుల్లోని కోట్లాది రూపాయల విలువైన మట్టిని అమ్ముకున్నారని ఆరోపించారు. విలువైన భూములను అనుచరుల ద్వారా కబ్జా చేశారన్నారు. ఈ సారి అవకాశమిస్తే మొత్తం భీమిలినే మింగేసినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్నారు. ముందు జాగ్రత్తగా ఓటర్లంతా ఆలోచించి ఇలాంటి చెడు చేసే నాయకులకు బుద్ధి చెప్పి తరిమికొట్టాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి తరిమికొట్టాలని కోరారు.

ఓర్వలేకే పచ్చబ్యాచ్ కుట్రలు

గత ఐదేళ్లు మంచి చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనతోపాటు విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. చంద్రబాబు పచ్చి దగాకోరు, మోసకారి అన్నారు. గతంలో 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా అవకాశం వచ్చినా ఒక్క మంచి పనీ చేయలేదన్నారు. ఈ ఎన్నికల తర్వాత చంద్రబాబు, పవన్, లోకేష్, గంటాలకు రాజకీయ సన్యాసం తప్పదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సిద్ధం సభలకు వస్తున్న జన సునామీని చూసి పచ్చ మంద ఓర్వలేక కుట్రలు, కుతంత్రాలకు తెర తీస్తున్నారన్నారు. మరో వారం రోజుల్లో ప్రజలంతా ఓటుతో పచ్చ బ్యాచ్ కుట్రలకు తెర వేస్తారన్నారు. ప్రచారంలో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దాట్ల పెదబాబు, భీమిలి ఎంపీపీ దంతులూరి వాసురాజు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను, జిల్లా కన్వీనర్ మద్దిల వెంకటరమణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తుపాకుల ఆదిలక్ష్మి, మజ్జి సూరినాయుడు, మజ్జి శ్రీనివాసరావు, కాద సూర్యనారాయణ, చెల్లూరి నగేష్, కేపీ సత్యనారాయణ, చిల్ల హరిరెడ్డి, పొట్నూరు చంద్రశేఖర్, పల్లా సన్యాసిరావు, కాళ్ల చినరాము, కాళ్ల సన్యాసిరావు, తుపాకుల అప్పలరాజు, తుపాకుల అప్పలస్వామి, పూసర్ల ఎర్రయ్య, బమ్మిడి అప్పన్న, పాల్గొన్నారు.

డెవలప్‌మెంట్ వాచ్

సచివాలయాలతో గ్రామ స్వరాజ్యం



టి.నగరపాలెం గ్రామ సచివాలయం


తాటితూరులో నిర్మించిన గ్రామ సచివాలయం

మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 77 ఏళ్ల అనంతరం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సాకారం చేసి చూపించారు. పాలనాపరమైన విషయాలు, అవసరమైన వివిధ సర్టిఫికెట్ల కోసం మండల, జిల్లా కేంద్రాల్లో అధికారుల చుట్టూ తిరగకుండా ప్రజల ఇంటి ముందే వాటిని అందించేందుకు గ్రామ, వార్డు సచివాలయాలతోపాటు ప్రతి 50 ఇళ్లకు ఒక వలంటీర్‌ను నియమించారు. ఇందులో భాగంగా భీమిలి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత ప్రజల కోసం రూ.14.95 కోట్లతో 46 సచివాలయాలు నిర్మించారు. ప్రస్తుతం ప్రజలకు అవసరమైన పరిపాలన ఈ సచివాలయాల ద్వారానే అందుతోంది.

– తగరపువలస


మూలకుద్దు గ్రామంలో నిర్మించిన సచివాలయం


గంభీరంలో ప్రజలకు సేవలందిస్తున్న గ్రామ సచివాలయం

మన్యం వీరుడు అల్లూరికి ఘన నివాళి


అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న పౌర సంక్షేమ సంఘం నాయకులు


అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు

మధురవాడ : స్వాతంత్ర్య సమర యోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పౌర సంక్షేమ సంఘం నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ 7వ వార్డు గణేష్‌నగర్ ఏఎస్‌ఆర్ పార్కులోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాన్ని, దేశభక్తిని కొనియాడారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు నాగోతి సూర్యప్రకాశరావు, కార్యవర్గ సభ్యులు జగన్‌మోహన్ చౌదరి, శ్రీపాద వెంకటరమణ, బెల్లాపు పాపారావు, శ్రీనివాసరెడ్డి, పోలిశెట్టి నాగేశ్వరరావు, డాక్టర్ నాగభూషణ్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది : భీమిలి బీచ్ రోడ్డు రుషికొండలో గల గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ భవన్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.చిన్నబాబు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27 ఏళ్ల వయసులో అల్లూరి చేసిన మహోన్నత త్యాగాన్ని ప్రస్తావించారు. అన్యాయానికి, దోపిడీకి వ్యతిరేకంగా ఆయన చేసిన అలుపెరుగని పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. శిక్షణ భవన్ సిబ్బంది పాల్గొన్నారు.

తగరపువలస : దేశ స్వాతంత్ర్యం కోసం గిరిజనులను ఐక్యం చేసి బ్రిటిష్ వారితో వీరోచితంగా పోరాటం చేసి అమరుడైన అల్లూరి సీతారామరాజు ఆంధ్రులకే కాకుండా దేశానికే గర్వకారణమని సీపీఐ సీనియర్ నాయకుడు అల్లు బాబూరావు అన్నారు. మంగళవారం అల్లూరి వర్ధంతి సందర్భంగా గుజ్జు రామునాయుడు భవన్‌లో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన పోరాట స్ఫూర్తిని దేశం మరువరాదన్నారు. చిల్ల నరసింహులు, కొండపు ఈశ్వరరావు, కానూరి రాంబాబు, చిల్ల రాంపైడి, మావూరి వీర్రాజు, మోర అప్పలరాజు, ఎల్లయ్యరెడ్డి పాల్గొన్నారు.

ఇనాం, కౌలు రైతులకూ సాయం అందించాం

- గంటా భూ కబ్జాలు, అరాచకాలు ప్రజలందరికీ తెలుసు
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


బోని గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


పేకేరులో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు

తగరపువలస : దేశంలో సాధారణ రైతులతోపాటు ఇనాం, కౌలు రైతులకు కూడా రైతు భరోసా సాయం అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆనందపురం మండలం బోని, శిర్లపాలెం, పేకేరు పంచాయతీల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల జరిగిన సభల్లో మాట్లాడారు. నియోజకవర్గంలోని బి.తాళ్లవలస, బోని, పేకేరు, కృష్ణాపురం, ముచ్చర్ల, శిర్లపాలెం తదితర పంచాయతీల్లో ఇనాం భూముల సమస్య కారణంగా రైతులకు గత ప్రభుత్వాల నుంచి ఎలాంటి సాయం, బ్యాంకుల నుంచి రుణాలు వచ్చేవి కాదన్నారు. సీఎం జగన్ దృష్టికి ఇనాం రైతుల సమస్యను తాను తీసుకెళ్లడంతో రాష్ట్ర వ్యాప్తంగా వున్న అటువంటి రైతులందరికీ న్యాయం జరిగిందన్నారు. చంద్రబాబు హయాంలో రైతుల వద్ద పండిన పంట కొనుగోలు చేసేవారు కాదన్నారు. దీంతో వర్షాలకు పంట మునిగి రైతులు నష్టపోయేవారన్నారు. సీఎం వైఎస్ జగన్ అధికారం చేపట్టిన తర్వాతే రైతులకు గిట్టుబాటు ధరలు ప్రకటించి కళ్లాల వద్ద ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నారన్నారు. రైతులకు మన ప్రభుత్వం అందిస్తున్న సాయంలో వివక్ష చూపకపోవడంతో టీడీపీ, జనసేన, బీజేపీలకు చెందిన వారూ ప్రయోజనం పొందుతున్నారన్నారు.

దోచుకోవడానికే గంటా పోటీ

ఈస్ట్ ఇండియా కంపెనీ వ్యాపారం పేరుతో మన దేశంలో అడుగుపెట్టినట్టు గంటా శ్రీనివాసరావు ఎక్కడ పోటీ చేసినా రియల్ ఎస్టేట్ భాగస్వాములైన ఘంటా బోసుబాబు, పేరం హరిబాబు తదితర కబ్జాదారులతో దిగుతారన్నారు. పొరపాటును ఓటు వేస్తే మన భూములన్నీ వాళ్లు దోచుకుంటారన్నారు. 2014 నుంచి 2019 మధ్య కాలంలో గంటా శ్రీనివాసరావు నియోజకవర్గంలో సృష్టించిన అరాచకాలు, చేసిన భూ కబ్జాలు ఇక్కడి ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. మనల్ని మనం పరిపాలించుకోవాలంటే సీఎం జగన్‌ను గెలిపించుకోవాలని కోరారు. మన ఆస్తులు వేరొకరు దోచుకోవాలంటే చంద్రబాబు లాంటి వారు అవసరమన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి పంచాయతీలో రూ.10 కోట్ల వరకు సంక్షేమ పథకాలు అందించిన సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఇందుకోసం ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బంక సత్యం, జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, భీమిలి ఏఎంసీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు బోని పార్వతి, బోని సన్యాసినాయుడు, దవళ నాగేశ్వరరావు, షిణగం అప్పలరాజు, బూర్లె పైడినాయుడు, కర్రి నాయుడు బాబు, కర్రి శ్రీదేవి, పేకేరు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


శిర్లపాలెంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావును సత్కరిస్తున్న నాయకులు

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

తగరపువలస: చిట్టివలస విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ దాకమర్రి రూరల్ ఫీడర్‌లో నిర్వహణ పనుల కారణంగా బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆపరేషన్ జోన్ – 3 ఈఈ పి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ అంతరాయం కారణంగా భీమిలి మండలంలోని టి.నగరపాలెం, శింగనబంద, మజ్జివలస, లక్ష్మీపురం, నారాయణరాజుపేట పంచాయతీలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని తెలిపారు.

జాతీయ స్థాయి రిఫరీ సెమినార్‌లో మధురవాడ క్రీడాకారులు


సెమినార్‌కి హాజరైన మధురవాడ క్రీడాకారులు

మధురవాడ: జాతీయ స్థాయి రిఫరీ సెమినార్‌లో మధురవాడ యూత్ తైక్వాండో క్రీడాకారులు పాల్గొన్నారు. ఇటీవల విజయనగరంలో మూడు రోజులపాటు నిర్వహించిన సెమినార్‌లో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన 150 మంది పాల్గొన్నారు. వారిలో మధురవాడ యూత్ తైక్వాండోకి చెందిన 12 మంది క్రీడాకారులు ఉండడం విశేషం. జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో రిఫరీ చేసేందుకు శిక్షణ పొందిన క్రీడాకారులు అందరూ అర్హత సాధించినట్టు వారు చెప్పారు.

ప్రచార పర్వం


తగరపువలస : భీమిలి మండలం తాటితూరు ఎస్సీ కాలనీలో ఏఎంసీ డైరెక్టర్ భాగం సుధాకర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార ర్యాలీ


తగరపువలస : ఇదదాసరిపేటలో ఇంటింటా ప్రచారంలో వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జి శిల్లా సరళారాణి, కరుణాకరరెడ్డి, జీరు వెంకటరెడ్డి, చిల్ల సూర్యనారాయణరెడ్డి, బాబయ్యరెడ్డి, ప్రమీల, జీరు పద్మ, అప్పలసూరమ్మ, చేట్ల శ్రీనివాసరెడ్డి, పీతల రాజారావు, కొసన శ్రీనివాసరెడ్డి


తగరపువలస : గల్లీరోడ్డు రెల్లిపేటలో ఇంటింటా ప్రచారంలో వైఎస్సార్ సీపీ యూత్ అధ్యక్షుడు బింగి హరికిరణ్ రెడ్డి, సరగడ శివాంజనేయ రెడ్డి, మునకాల ఆదినారాయణ రెడ్డి, డెక్కతి శ్రీనివాస రెడ్డి, బవిరిశెట్టి అప్పారావు, బైరెడ్ల సత్యనారాయణ, ఎర్రంశెట్టి అప్పారావు, శివ, గోవింద్, సరగడ శివారెడ్డి, చిల్ల గోపాలరెడ్డి, సూర్యంరెడ్డి, వీరబాబు


తగరపువలస : చిల్లపేటలో ప్రచారంలో వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి, జీరు శ్రీను, దళ్లి అప్పలరెడ్డి, ఎరుసు గోవింద్, అప్పలరాము, శ్రీను, కనక సింహాచలం, దళ్లి ప్రసాద్, వెంకటేష్


కొమ్మాది : జీవీఎంసీ 8వ వార్డు ఎండాడలో ప్రచారంలో ముదుండు రాజేశ్వరి, దువ్వి వాసు, నాయకులు


పీఎం పాలెం : పీఎం పాలెం ఆర్‌హెచ్ కాలనీలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు పిళ్లా సత్యనారాయణ, పిళ్లా సూరిబాబు, వాండ్రాసి శ్యామల, కొండమ్మ

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్


వివరాలు నమోదు చేసుకుంటున్న ఉద్యోగులు

భీమునిపట్నం: భీమిలిలోని జిల్లా విద్య శిక్షణ సంస్థ (డైట్) వద్ద మంగళవారం నియోజకవర్గ స్థాయిలో పోలీసులు, ఉద్యోగులకు నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఎన్నిక నిర్వహణ అధికారి ఎస్.భాస్కరరెడ్డి పర్యవేక్షణలో ప్రశాంతంగా జరిగింది. మొత్తం 1200 మంది ఓటర్లలో మొదటి రోజు 396 ఓట్లు పోలయ్యాయి. బుధవారం మిగిలిన ఉద్యోగులు ఓటు వేసే అవకాశం వుంది.

తీరంలో భారీ వర్షం

కొమ్మాది: ఒక్కసారిగా కమ్ముకొచ్చిన మేఘాలు, భీకర గాలులు, భారీ వర్షంతో మంగళవారం వాతావరణం చల్లబడింది. సుమారు మూడు గంటలపాటు కురిసిన భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాలు, తిమ్మాపురం, రుషికొండ ఐటీ జంక్షన్, రామాద్రి రహదారులు జలమయమయ్యాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గత కొద్ది రోజుల నుంచి భానుడి ప్రతాపానికి విలవిల్లాడిన జనం అకాల వర్షంతో కాస్త ఉపశమనం పొందారు.

రిషితశ్రీకు నగదు బహుమతి


రిషితశ్రీకు రూ.25 వేలు అందిస్తున్న సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ సభ్యులు

భీమునిపట్నం: భీమిలికి చెందిన మైలిపల్లి రిషితశ్రీ పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించినందుకు స్థానిక సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ సభ్యులు ఆమెకు మంగళవారం నగదు బహుమతి అందించారు. రిషితశ్రీ 600 మార్కులకు 595 సాధించి రాష్ట్రంలో నాలుగో స్థానంలో నిలిచింది. స్పందించిన వాకర్స్ సభ్యులు రూ.25 వేలు అందించారు. ఈ సందర్భంగా వాకర్స్ అధ్యక్షుడు కోట మల్లిఖార్జునరావు మాట్లాడుతూ పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించడం ద్వారా రిషితశ్రీ ఈ ప్రాంతవాసులకు గర్వ కారణంగా నిలిచిందన్నారు. అవనాపు అప్పలనాయుడు, బొండ బాలాజీ, కోట పద్మారాణి, ఎస్.ఆనందరావు, ఎంవీ పార్వతీశం, టి.భీమారావు, పి.సింహాద్రి పాల్గొన్నారు.